“నిశ్చయంగా అల్లాహ్ (తన దాసులలో) ఒక దాసుని ప్రేమించినపుడు జిబ్రయీల్ అలైహిస్సలాంను పిలిచి ఇలా అంటాడు: “నేను ఫలానా దాసుడిని ప్రేమిస్తున్నాను, కనుక అతడిని ప్రేమించు”. అపుడు జిబ్రయీల్ అలైహిస్సలాం అతడిని ప్రేమిస్తాడు

అబూ హురైరాహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “నిశ్చయంగా అల్లాహ్ (తన దాసులలో) ఒక దాసుని ప్రేమించినపుడు జిబ్రయీల్ అలైహిస్సలాంను పిలిచి ఇలా అంటాడు: “నేను ఫలానా దాసుడిని ప్రేమిస్తున్నాను, కనుక అతడిని ప్రేమించు”. అపుడు జిబ్రయీల్ అలైహిస్సలాం అతడిని ప్రేమిస్తాడు. మరియు అతడు (జిబ్రయీల్) ఆకాశాలలో పిలుపునిస్తాడు; అతడు ఇలా అంటాడు: “నిశ్చయంగా అల్లాహ్ ఫలానా వ్యక్తిని ప్రేమిస్తున్నాడు, కనుక అతడిని ప్రేమించండి”, అపుడు ఆకాశ నివాసులందరూ అతడిని ప్రేమిస్తారు. అప్పుడు అతనికి భూమిపై ఆమోదం లభిస్తుంది. అలాగే ఒకవేళ అల్లాహ్ (తన దాసులలో) ఒకరిని ద్వేషించినట్లయితే, జిబ్రయీల్ అలైహిస్సలాంను పిలిచి ఇలా అంటాడు: “నిశ్చయంగా నేను ఫలానా వ్యక్తిని ద్వేషిస్తున్నాను. కనుక అతడిని ద్వేషించు. అపుడు జిబ్రయీల్ అలైహిస్సలాం అతడిని ద్వేషిస్తాడు. అపుడు జిబ్రయీల్ ఆకాశావాసులలో పిలుపునిస్తాడు, అతడు (జిబ్రయీల్) ఇలా అంటాడు: “నిశ్చయంగా అల్లాహ్
ఫలానా వ్యక్తిని ద్వేషిస్తున్నాడు, కనుక అతడిని ద్వేషించండి”. అపుడు వారందరూ
అతడిని ద్వేషిస్తారు. మరియు అతని పట్ల భూమిలో ద్వేషం స్థిరపడుతుంది”. [ప్రామాణికమైన హదీథు] [సహీహ్ ముస్లిం]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: “తన ఆజ్ఞలను పాటించే మరియు తన నిషేధాలనుండి దూరంగా ఉండే విశ్వాసి అయిన దాసుడిని అల్లాహ్ ప్రేమించినప్పుడు, ఆయన జిబ్రయీల్ అలైహిస్సలాంను పిలిచి ఇలా అంటాడు: “నిశ్చయంగా సర్వోన్నతుడైన అల్లాహ్ ఫలానా వ్యక్తిని ప్రేమిస్తున్నాడు, కనుక అతడిని ప్రేమించు”. అపుడు దైవదూతల నాయకుడైన జిబ్రయీల్ అలైహిస్సలాం అతడిని ప్రేమిస్తాడు. ఇంకా జిబ్రయీల్ అలైహిస్సలాం ఆకాశాల దైవదూతలందరిలో ఇలా ప్రకటిస్తాడు: “నిశ్చయంగా మీ ప్రభువు ఫలానా వ్యక్తిని ప్రేమిస్తున్నాడు, కనుక అతడిని ప్రేమించండి. అపుడు ఆకాశవాసులందరూ అతడిని ప్రేమిస్తారు. మరియు అతని పట్ల ప్రేమ, ఇష్టము, ప్రేరణల ద్వారా విశ్వాసుల హృదయాలలో అతని పట్ల ఆమోదము వేయబడుతుంది. మరియు అల్లాహ్ ఎవరైనా దాసుడిని ద్వేషించినట్లయితే, ఆయన జిబ్రయీల్ అలైహిస్సలాంను పిలిచి ఇలా అంటాడు: “నిశ్చయంగా నేను ఫలానా వ్యక్తిని ద్వేషిస్తున్నాను, కనుక అతడిని ద్వేషించు. అపుడు జిబ్రయీల్ అలైహిస్సలాం అతడిని ద్వేషిస్తాడు. ఇంకా జిబ్రయీల్ అలైహిస్సలాం ఆకాశ వాసులందరిలో ఇలా ప్రకటిస్తాడు: “నిశ్చయంగా మీ ప్రభువు ఫలానా వ్యక్తిని ద్వేషిస్తున్నాడు, అతడిని ద్వేషించండి”. అపుడు వారు అతడిని ద్వేషిస్తారు. మరియు విశ్వాసుల హృదయాలలో అతని పట్ల ద్వేషం మరియు అసహ్యం నాటబడతాయి.